# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## సీపీ డిఎస్ చౌహాన్

**మల్కాజిగిరి, ముద్ర:** పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చిన వారితో రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొన్నారు. అనంతరం అక్కడ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది పని తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సివిల్ వివాదాలలో పోలీసులు తలదూర్చకూడదని చెప్పారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, మహిళలు, వృద్ధుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి, శివారు ప్రాంతాలలో నివాసాలు ఉంటూ అక్రమాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలన్నారు. ఇప్పటి



నుండి నెలకు ఒకసారి పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్, నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్, భువనగిరి స్టేషన్ తదితర ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటానని సీపీ చెప్పారు. నిరంతరం నిఘా పెంచటం వలన చైన్ స్నాచింగ్ లు తగ్గాయన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం మహేశ్వరం జోన్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

ముద్ర
Sat, 06 May 2023
epaper.mudranews.in/c/72351212

# ఫిర్యాదులను తక్షణమే స్పందించి పరిష్కరించాలి: సీపీ డిఎస్ చౌహాన్ ఐపీఎస్





# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. శుక్రవారం పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చిన వారితో సీపీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బంది పని తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సివిల్ వివాదాల్లో పోలీసులు పాల్గొనకూడదని, సివిల్ వివాదాల కేసులను కోర్టులో చూసుకోవాలని సూచించాలన్నారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధుల సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి స్థానిక శివారు ప్రాంతాల్లో నివాసాలుంటూ అక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. నెలకోసారి పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్, భువనగిరి స్టేషన్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటానని సీపీ అన్నారు. ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి తన దగ్గరకు రావటానికి దూరం అవుతున్నందు వల్ల తానే స్వయంగా వచ్చి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు. నిరంతరం నిఘా పెంచటం వల్ల చైన్ స్నాచింగ్‌లు తగ్గాయన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మహేశ్వరం జోన్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

# భూములపై ఫిర్యాదులొద్దు.. న్యాయస్థానాలకు వెళ్లండి



పహాడీషరీఫ్ ఠాణాలో మాట్లాడుతున్న కమిషనర్ చౌహాన్

పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: వివాదాస్పద భూములపై మాకు ఫిర్యాదులు చేయవద్దని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. న్యాయస్థానాన్ని సంప్రదించండి.. తీర్పు మీకు అనుకూలంగా వస్తే రాచకొండ పోలీసులు మీకు అండగా ఉంటారని.. ఆక్రమణదారుల భరతం పడతామని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పహాడీషరీఫ్ ఠాణాలో ఉండగా పలువురు మా స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయని ఫిర్యాదులు చేశారు. ఈ విషయంపై ఆయన బాధితులతో మాట్లాడుతూ ఆక్రమణదారులను చట్టపరంగా ఎదుర్కోవాలని సూచించారు. మా కమిషనరేట్ పరిధి ఠాణాల్లో ఏ ఇన్‌స్పెక్టర్ ఇలాంటి సివిల్ విషయాల్లో జోక్యం చేసుకోరన్నారు. కమిషనరేట్ పరిధి పెద్దది కావడంతో అన్ని చోట్ల ప్రజలకు అందుబాటులో ఉండేలా మేము ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. బాధితులు కమిషనరేట్‌కు రావడం కోసం కష్టపడకండి.. నేనే మీ వద్దకు వచ్చి మీ ఫిర్యాదును స్వీకరిస్తానని చెప్పారు. మహేశ్వరం డీసీపీ చింతమనేని శ్రీనివాస్, పహాడీషరీఫ్, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్లు భాస్కర్, కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.